క్లుప్తంగా

పోలింగ్ స్టేషన్లపై సమీక్ష



వత్సవాయి: త్వరలో జరగనున్న కాకరవాయి ఎంపీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో రాజకీయపార్టీల మండల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వైకుంఠరావు, ఎంపీడీవో ఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ ఉప ఎన్నిక నేపథ్యంలో కాకరవాయి సెగ్మెంట్‌లోని పోలింగ్ స్టేషన్ల వివరాలను కాకరవాయి, వేమలనర్వ గ్రామ పంచాయతీ కార్యాలయాలతోపాటు ఎంపీడీవో కార్యాలయంలో కూడా ప్రచురించామని చెప్పారు. ఈ పోలింగ్ స్టేషన్లపై ఎవరికన్నా అభ్యంతరాలుంటే చెప్పాలని కోరారు. దీనిపై అభ్యంతరాలు లేవని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి బోనాలు



పెనుగంచిప్రోలు: శ్రీతిరుపతమ్మ అమ్మవారి చినతిరునాళ్లకు మొదటి రోజు మంగళవారం భక్తుల సందడి మొదలైంది. పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మునేరులో నీరు లేక పోవటంతో ఆలయ అధికారులు తాత్కాలికంగా జల్లుస్నానాలు ఏర్పాటు చేశారు. వేల సంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారికి పాలు, పొంగళ్లతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మునేరులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కేశఖండనశాలలో భక్తులు తలనీలాలు తీయించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

వెండి ఆభరణాల సమర్పణ



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మవారికి మంగళవారం గ్రామానికే చెందిన కన్నేటి వెంకటరమణ దంపతులు, చుంచు హైమావతి రూ.35 వేల విలువ చేసే వెండి ఆభరణాలను ఆలయ ఈఓ జీవీడీఎస్ లీలాకుమార్, చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు.

ముగిసిన శ్రీలక్ష్మి జన్మనక్షత్ర మహోత్సవాలు



నందిగామ టౌన్: మండలంలోని మాగల్లు గ్రామంలోని వైకుంఠ నారాయణ క్షేత్రంలో 108 అడుగుల లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీ జన్మ నక్షత్ర మహోత్సవములు మంగళవారం ముగిశాయి. పూజా కార్యక్రమాలను అర్చకుడు అంగర రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి వారి దివ్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఊంజల సేవ, శ్రీసూక్త సహిత విశేష అర్చన, సుమంగళి ద్రవ్యాలు అమ్మవారికి సమర్పించిన అనంతరం మహిళలకు పసుపు, కుంకుమ, పూలు, గాజులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కోవెలమూడి వెంకట నారాయణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి వ్యాయామం అవసరం



పరిటాల(కంచికచర్ల): మండలంలోని పరిటాల అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం డైట్ కంట్రోల్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విజయవాడ వెల్నెస్ సీనియర్ కోచ్ ఫిరోజ్ పర్వీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో కొవ్వు శాతం అధికంగా ఉంటుందన్నారు. ఆహారంలో పీచు పదార్థం ఉండేలా చూడాలని, శారీకర శ్రమ లేకపోవటం వల్ల పొట్ట సైజు పెరుగుతుందన్నారు. తినే ఆహారంలో 50 నుంచి 60 శాతం కార్బోహైడ్రేట్స్‌తో పాటు తగినంత మాంసకృత్తులుండాలన్నారు. ప్రతి రోజు నడవటం, వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కే రామ్మోహన్‌రావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శశిధర్, పలు విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పంలో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు



పరిటాల చెత్త సంపద తయారీ కేంద్రంలో క్లాప్ మిత్రలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు

పరిటాల(కంచికచర్ల): జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు అన్నారు. మండలంలోని పరిటాల చెత్త సంపద తయారీ కేంద్రంలో నందిగామ డివిజన్ స్థాయిలో జరిగే ఓరియంటేషన్ ప్రోగ్రాం లోకల్ ట్రెనింగ్ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను డబ్బాలలో వేర్వేరుగా చేసి పంచాయతీ ట్రాక్టర్లు, రిక్షాలు వచ్చినప్పుడు వారికి అందజేసి తగిన సూచనలు ఇవ్వాలన్నారు. తడి, పొడి చెత్తలతో వర్మీ కంపోస్టు ఎరువులను తయారు చేసి గ్రామాల ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. అనంతరం క్లాప్ మిత్రాలను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఎంపీడీఓ కే బాలశంకరరావు, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మీర్జావలి, క్లాప్‌మిత్రలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కంచికచర్ల: వైఎస్సార్ జగనన్న కాలనీ లే అవుట్‌లలో ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు అన్నారు. కంచికచర్ల జగనన్న లే అవుట్-1, 4కు వెళ్లే రోడ్డు అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం కోసం బోరు పంపులు వేసి నీటివసతి కల్పించామని, విద్యుత్ సౌకర్యం, రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాలనీ లే అవుట్‌కు వెళ్లే రోడ్డు పెద్ద పెద్ద గోతులుగా ఏర్పడటంతో మండల పరిషత్ నుంచి రూ.12 లక్షల నిధులు మంజూరు చేయించి రోడ్డు అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, ఉప సర్పంచి వేమా సురేష్ బాబు, ఎంపీడీఓ కే బాలశంకరావు, పంచాయతీ రాజ్ ఏఈ టీవీ రవికుమార్, నాయకులు దేవరకొండ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశం

పరిటాలలో గడప గడపకు మన ప్రభుత్వం



పరిటాలలో ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావుకు సమస్య వివరిస్తున్న మహిళ

కంచికచర్ల: ముస్లిం మహిళ షేక్ మునిరాబీకి ఇంటి స్థలం ఇవ్వాలని ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు వీఆర్వో శ్రీలక్ష్మిని ఆదేశించారు. మండలంలోని పరిటాల గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిరాబీ అనే మహిళ తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావుకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు వీఆర్వో శ్రీలక్ష్మిని పిలిచి ఆవిడకు ఎందుకు ఇంటి స్థలం రాలేదని అడిగారు. మొదటిసారి బియ్యం కార్డు లేదని, రెండో విడతలో రేషన్ (బియ్యం)కార్డు వచ్చిందని బదులిచ్చారు. తక్షణమే ఇంటి స్థలం వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దీంతో మహిళ ఆనందం వ్యక్తంచేసింది. డ్రెయినేజీలో మురుగునీరు పారుదల కావటంలేదని షేక్ అన్వర్ ఎమ్మెల్యేకు తెలియజేయగా పంచాయతీ అధికారులను పిలిచి డ్రెయినేజీలో మురుగునీరు పారుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇదంతా గ్రామ పంచాయతీ అధికారులు చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేసి సమస్యలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ చరిత్రలోనే ప్రజలకిచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చిన ఏకైక సీఎం జగన్ అన్నారు. ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం సీఎం జగన్ ప్రభుత్వమన్నారు. అర్హతగల ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకై క రాష్ట్రం మనదేనన్నారు. ఎంపీపీ షేక్ మలక్ బషీర్, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, గ్రామ గృహసారథుల మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మావతి, నాయకులు మార్త శ్రీనివాసరావు, వెంపరాల ఆంజనేయులు, కర్ల రామకృష్ణ, శివనాగేశ్వరరావు, జమలయ్య, జాన్ బాబు, ఏసుబాబు, యద్దనపూడి విజయారావు, వేముల జీవరాజు, జిక్కుల నరసింహారావు, పీ కిషోర్, ఏ విజయ్, వేములు నాగరాజు, పంచాయతీ కార్యదర్శి మీర్జావలి, వెల్లంకి రామా రావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సర్ సర్దార్ విశ్వనాథం ఆశయాల సాధనకు కృషి



విశ్వనాథం విగ్రహానికి నివాళులర్పిస్తున్న సామినేని వెంకటకృష్ణప్రసాద్, పార్టీ నేతలు

జగ్గయ్యపేట అర్బన్: పేట పట్టణ మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ సీనియర్ రాజకీయవేత్త, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తండ్రి సర్దార్ సామినేని విశ్వనాథం 6వ వర్ధంతిని మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీమతి గెంటేల శకుంతలమ్మ (ఎస్‌జీఎస్) కళాశాలలోని విశ్వనాథం విగ్రహానికి, స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న విగ్రహానికి విశ్వనాథం మనుమడు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనాయకుడు సామినేని వెంకటకృష్ణప్రసాద్, పార్టీనేతలు, కార్యకర్తలు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పేర్కొన్నారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, ఎంపీపీ మార్కపూడి గాంధీ, విజయవాడ కనకదుర్గ ఆలయం ట్రస్ట్‌బోర్డు సభ్యులు నంబూరి రవి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షుడు మొహిద్దీన్, బద్దూనాయక్, గోగుల వెంకయ్య, చారుగుండ్ల కొండ, ఏఎంసీ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఎస్‌జీఎస్ కళాశాల కార్యదర్శి కె.సాయిబాబు, శ్రీకృష్ణ దేవరాయ సేవాసమితి (కాపు సంఘం) అధ్యక్ష, కార్యదర్శులు యలమంచి రాజేంద్రప్రసాద్, ముత్యాల శేషు, పెద్ద శివాలయం చైర్మన్ గెల్లా పూర్ణ, పార్టీ నాయకులు సలాది సూరిబాబు, కొత్తా పురుషోత్తం, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలింతలకు పండ్లు, రొట్టెల పంపిణీ



రొట్టెలు పంపిణీ చేస్తున్న సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ తదితరులు

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట మాజీ సర్పంచ్ సర్దార్ సామినేని విశ్వనాథం వర్ధంతి సందర్భంగా మంగళవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు చారుగుండ్ల కొండ నాయకత్వంలో స్థానిక ప్రభుత్వాస్పత్రిలో బాలింతలకు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు , చిన్నారులకు దోమ తెరలను పార్టీ నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడుఆకులశ్రీకాంత్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ప్రతినిధులుకఠారి హరి, పఠాన్ అక్బర్‌ఖాన్, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, మొహిద్దీన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

వీరులపాడు: రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఇన్‌చార్జ్ ఎంఈవో చిట్టిబాబు పేర్కొన్నారు. మండలంలోని చౌటపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. అనంతరం రానున్న పదో తరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లెపోగు పుల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ కోట రామారావు, ఉప సర్పంచ్ కోట సంగయ్య, ఎంపీటీసీ సభ్యురాలు పల్లెపోగు మార్తమ్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

● నా కష్టం నీకొద్దురా కన్నా..!



చిన్నారికి నీడ ఏర్పాటు చేసి పనిలో నిమఘ్నమైన తల్లి

నా కష్టం నీకొద్దుర కన్నా..
ఎండనకా వాననకా
నీ కోసమే నా శ్రమంతా..
హాయిగా బజ్జోర కన్నా..
అంటూ పట్టణంలో
రహదారి విస్తరణ పను
లకు వచ్చి తన గారాల
బిడ్డకు ఓ దుప్పటితో నీడ
కల్పించి సుఖనిద్రకు
మార్గం చూపిన
మహిళామతల్లికి
మహిళా దినోత్సవ
శుభాకాంక్షలు..

-నందిగామ

మహిళలకు ఘన సత్కారం



కంచికచర్ల జెడ్పీ స్కూల్‌లో మహిళా ఉపాధ్యాయినులను సత్కరిస్తున్న హెచ్‌ఎం

కంచికచర్ల: మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని హెచ్‌ఎం ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం మహిళా ఉపాధ్యాయులను హెచ్‌ఎం పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా మహిళలు ఎదగాలన్నారు. మండలంలోని గండేపల్లి, మోగులూరు, పరిటాల, పెండ్యాల, గొట్టుముక్కల, గనిఆత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సర్పంచ్‌కు సత్కారం



సర్పంచ్‌ను సన్మానించి జ్ఞాపికను అందిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్

భీమవరం(వత్సవాయి): ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జల్‌జీవన్ మిషన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో సర్పంచ్ భీమాల వెంకట సుజాతను మంగళవారం ఘనంగా సత్కరించారు. గ్రామ సచివాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్‌లో నిర్వహణలో భాగంగా నీటి అవసరాలు, నిర్వహణపై ప్రతి నెలా సమావేశాలు నిర్వహించడంలో చురుకైనపాత్ర పోషించినందుకుగాను సర్పంచ్‌ను సన్మానించామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ భీమాల వెంకయ్య, ఎంపీటీసీ చెన్నమ్మ, గ్రామస్తులు చింతకుంట్ల వెంకటరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష, టీం లీడర్లు లక్ష్మి, హారిక, వలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: జల్‌జీవన్ మిషన్, గ్రామీణ నీరు, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ సర్పంచ్‌గా వేల్పుల పద్మకుమారిని ఎంపిక చేసి సన్మానించారు. సన్మాన పత్రం అందజేశారు. జల్‌జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రామకృష్ణ, హార్ట్ అమలు సహాయక సంస్థ కో-ఆర్డినేటర్ లక్ష్మీహారిక, లక్షణ్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవి కుమార్, గ్రామ కార్యదర్శి శ్యామ్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం మంగళవారం పలు విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక విజ్ఞాన్ హైస్కూల్‌కు చెందిన రెండు బ్రాంచ్‌లలో ఉన్న 40 మంది మహిళా ఉపాధ్యాయులను స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ ఎస్ఎస్.సుదీష్, ఎస్ఎస్ఎస్ ఆఫీసర్ పి.శ్రీనివాసరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజ్ఞాన్ హైస్కూల్‌లో హోలీ పండుగ వేడుకలు డైరెక్టర్ తన్నీరు సుధారాణి ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు, ఉపాధ్యాయులకు రంగులు చల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



పద్మకుమారిని సన్మానిస్తున్న జల్‌జీవన్ మిషన్, హార్ట్ అమలు సంస్థ సభ్యులు



సన్మానం పొందిన మహిళలతో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి

నేటి నుంచి పుష్కలంగా నీటి విడుదల

కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు



మాట్లాడుతున్న తన్నీరు నాగేశ్వరరావు,చిత్రంలో అధికారులు, నీటి సంఘాల నాయకులు

జగ్గయ్యపేట అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి రైతు పాలనలో అన్నదాతలకు ఎన్నడూ అన్యాయం జరగదని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. పేట నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను హయాంలో ఏనాడు ఇబ్బందులు ఏర్పడలేదని, ఇకముందు కూడ ఉండవని భరోసా ఇచ్చారు. మంగళవారం స్థానిక ఎన్ఎస్‌పీ కార్యాలయంలో రైతులు, నీటి సంఘం నాయకులు, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ఉదయభాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, తెలంగాణ సీఎం కే చంద్రశేఖర్, ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి నీటి సమస్య పరిష్కారానికి కృషిచేసినట్లు తెలిపారు. గత నెల 20 న పశ్చిమ కృష్ణా ఎమ్మెల్యేలతో, తరువాత జరిగిన జిల్లా పరిషత్ సమావేశాల్లో నీటి సమస్య గురించి విస్తృతంగా చర్చించడంతో పాటు పేట నుంచి నీటి సంఘాల ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులను ఖమ్మం సీఈ కార్యాలయానికి పంపించి పరిష్కార మార్గాలను అన్వేషించినట్లు తెలిపారు. దీంతో ఈ నెల 8 నుంచి చెరువు మాధారం రిజర్వాయర్ నుంచి నందిగామ, దాములూరు మేజర్లకు నీరు వస్తుందన్నారు. గత అక్టోబర్ నెలలో నాగార్జున సాగర్‌కు 35 కి.మీ దూరంలోని హాలియా వద్ద లెఫ్ట్ కెనాల్‌కు ఏర్పడిన పెద్ద గండి వలన మనకు ప్రధానంగా నీటి సమస్య ఏర్పడగా తాత్కాలికంగా పూడ్చారన్నారు. మాజీ నీటి సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి వాసు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ సామినేని లక్ష్మీనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కల్యాణపు నాగరాజు, కల్యాణపు మాధవరావు,ఎన్ఎస్‌పీ ఈఈ పి.శ్రీనివాసన్, ఎంపీపీ మార్కపూడి గాంధీ, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడు ఊట్ల నాగేశ్వరరావు,మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, ఎన్ఎస్‌పీ సైదా, మన్నె అప్పారావు, సర్పంచ్ బొల్లం నారాయణప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి చేయండి

వీరులపాడు: రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా గృహ సారథులు పని చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో మంగళవారం రాత్రి గృహ సారథుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ సారథులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, సర్పంచ్ హుసేన్‌బీ, ఎంపీటీసీ సభ్యుడు వేమిరెడ్డి కోటేశ్వరి, వేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నరేందర్ రెడ్డి, పాపిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

నందిగామ టౌన్: వాహనదారులు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని సీఐ సతీష్ పేర్కొన్నారు. పట్టణంలో పలు ప్రధాన కూడళ్లలో మంగళవారం ఆయన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాంగ్ పార్కింగ్ వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. దుకాణాల ఎదుట రోడ్లపై వాహనాలు నిలపటం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని చెప్పారు. దుకాణదారులు కూడా రోడ్డుపై వాహనాలు నిలుపుదల చేయకుండా చూడాలని సూచించారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం

పెనుగంచిప్రోలు: శ్రీతిరుపతమ్మవారి చిన్న తిరునాళ్ల సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సర్పంచ్ వేల్పుల పద్మకుమారి మంగళవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తిరునాళ్లకు వచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పూసల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చేని కుమారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, ఎగ్జిబిషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతాక్రమంలో సమస్యల పరిష్కారం

నందిగామ టౌన్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మధిర రోడ్డు-1 సచివాలయం పరిధిలోని ఒకటి, రెండు వార్డుల కౌన్సిల్ సభ్యులు, అధికారులు, సచివాలయ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. సచివాలయం పరిధిలో వచ్చిన సమస్యల పై చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, వార్డు కౌన్సిలర్లు పాకాలపాటి కిరణ్, తానూరి రాము, దాసు, మున్సిపల్ ఏఈ ఫణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీస్తు చూపిన మార్గంలో నడవాలి

నందిగామ టౌన్: క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలని విజయవాడ నేత్రాసన పీఠాధిపతి బిషప్ తెలగతోటి రాజారావు పేర్కొన్నారు. పరిశుద్ధ సిలువగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ప్రార్థనలు, సమష్టి దివ్యబలిపూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తోటి వారిపట్ల ప్రేమ, దయ, జాలి ఉండాలన్నారు. ఫాదర్‌లు జెనియార్, ఫెలోమెన్‌రాజు, భక్తులు పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీకృష్ణ కల్యాణం



రామచంద్రునిపేట(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసియున్న రాధారుక్మిణీ సత్యభామ సమేత కృష్ణ స్వామి వారి కల్యాణం మంగళవారం అర్ధరాత్రి కనుల పండువగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై ఉత్సవమూర్తులకు అర్చకులు జొన్నబొట్ల కిషోర్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. ఈ వేడుకలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, సీఐ నాగమురళీ, తదితరులు పాల్గొన్నారు.